మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక


రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :294 ఎడిటర్: గొడిశాల సోమయ్య మంగళవారం 25-03-2025 పేజీలు :8 వెల : 3 రూ

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066



# బెట్టింగ్ యాప్స్ కేసుల్లో కీలక పరిణామం

సంచలనం సృష్టిస్తోన్న బెట్టింగ్ యాప్స్ కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. యాప్ యజమానులే టార్గెట్‌గా పోలీసుల చర్యలు చేపట్టారు. ఇప్పటికే 19మంది యాప్ ఓనర్లపై కేసులు నమోదు చేశారు. జంగిల్ రమ్మి డాట్ కామ్, ఏ 23, యోలో 247 ఫెయిర్ ప్లే, జీత్‌విన్, విబుక్, తాజ్ 77, వివి బుక్, ధనిబుక్ 365, మామ247, తెలుగు365, ఎస్365 జై365, జెట్‌ఎక్స్, పరిమ్యాచ్, తాజ్777బుక్, ఆంధ్రా365 యజమానులపై కేసులు ఫైల్ అయ్యాయి. ఇల్లీగల్ బెట్టింగ్‌కు నిర్వాహకులే బాధ్యులని ప్రాథమిక ఆధారాలు సేకరించారు. వారందరిని నిందితులుగా చేర్చి మియాపూర్ కోర్టులో మెమో దాఖలు చేశారు. యాప్‌ల యజమానులకు నోటీసులు ఇచ్చి విచారించనున్నారు.బెట్టింగ్ యాప్లను ప్రమోషన్ చేసిన వారిలో టాలీవుడ్ సెలబ్రిటీలు కూడా ఉన్నారు. దీంతో వారిని, ఇన్‌ఫ్లూయెన్సర్స్‌ను ఛార్జ్ షీట్ లో సాక్షులుగా చేర్చే యోచనలో పోలీసులు ఉన్నట్లు తెలుస్తోంది. యాప్ ప్రమోషన్స్ చేసిన వాళ్లలో కొందరి స్టేట్మెంట్ పోలీసులు రికార్డు చేశారు. మరికొందరి స్టేట్మెంట్లను రికార్డు చేయనున్నారు. ఈ బెట్టింగ్ కేసులో విష్ణుప్రియ, రీతూ చౌదరిలను పంజాగుట్ట పోలీసులు ఇప్పటికే విచారించారు. ఇక సోమవారం శ్యామల పంజాగుట్ట పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. దాదాపు మూడున్నర గంటలకు పైగా విచారణ సాగింది. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ చేయడం తప్పేనని.. దీనివల్ల నష్టపోయిన కుటుంబాల లోటు తీర్చలేమని.. ఇక ముందు ఇలాంటివి జరగకుండా చూసుకుంటామని శ్యామల స్పష్టం చేశారు. పోలీసుల విచారణకు సహకరిస్తామని, చట్టం, న్యాయవ్యవస్థపై నమ్మకముందని అన్నారు శ్యామల.

## హైదరాబాద్‌లో మరో ఘోరం..

### ఎంఎంటీఎస్ ట్రైన్‌లో యువతిపై అత్యాచారయత్నం..!



నిర్భయ లాంటి కఠిన చట్టాలున్నప్పటికీ.. మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు ఆగడం లేదు.. కామాంధులు రోజురోజుకు రెచ్చిపోతూ.. దారుణాలకు పాల్పడుతున్నారు.. ఎప్పటికప్పుడు కఠిన చర్యలు తీసుకుంటున్నా.. శిక్షలు విధిస్తున్నా.. నేరాలు మాత్రం ఆగడం లేదు.. తాజాగా.. హైదరాబాద్ నగరం పరిధిలో మరో దారుణం చేసుకుంది.. సికింద్రాబాద్ నుంచి మేడ్చల్ వెళ్తున్న ఎంఎంటీఎస్ ట్రైన్‌లో యువతిపై అత్యాచారయత్నం జరిగింది.. ఈ ఘటన సంచలనంగా మారింది.. సికింద్రాబాద్ నుంచి మేడ్చల్ వెళ్తున్న ఎంఎంటిఎస్ ట్రైన్‌లో ఒంటరిగా ఉన్న యువతిపై ఓ దుండగుడు అత్యాచారయత్నం చేశాడు.. దీంతో యువతి అతన్ని ప్రతిఘటించి.. కదులుతున్న ట్రైన్‌లో నుంచి ఒక్కసారిగా దూకేసింది.. దీంతో యువతికి తీవ్రగాయాలయ్యాయి. తీవ్రగాయాలపాలైన ఆ యువతిని పోలీసులు గాంధీ ఆసుపత్రికి తరలించి.. చికిత్స అందిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న సికింద్రాబాద్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.. దుండగుడి కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి..వివరాల ప్రకారం.. మేడ్చల్‌లోని హాస్టల్‌లో ఉంటున్న ఆ యువతి సెల్‌ఫోన్ పాడవడంతో సికింద్రాబాద్ వచ్చింది. సెల్‌ఫోన్ బాగుచేయించుకున్న తర్వాత తిరిగి ఎంఎంటీఎస్‌లో మేడ్చల్ బయల్దేరింది. మహిళల కోచ్‌లో తనతోపాటు ఉన్న మరో ఇద్దరు మహిళలు అల్వాల్‌లో దిగిపోయారు. కాసేపట్లో మేడ్చల్ వస్తుందన్న సమయంలో ఓ దుండగుడు ఆ కోచ్‌లోకి ప్రవేశించి ఆమెపై అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. అతడి నుంచి తప్పించుకునేందుకు ఆ యువతి కదులుతున్న ట్రైన్‌లో నుంచి దూకేసింది. ఆమెకు తీవ్ర గాయాలవడంతో జీఆర్పీ పోలీసులు గాంధీ ఆస్పత్రికి తరలించారు. సీసీ ఫుటేజీల ఆధారంగా దుండగుడి ఆచూకీ కోసం గాలిస్తున్నారు పోలీసులు..


## రాహుల్ గాంధీకి భారత పౌరసత్వం లేదా.. కోర్టు కీలక ఆదేశాలు..



కాంగ్రెస్ పార్టీ ఎంపీ, రాహుల్ గాంధీ(%ఘుష్ట్రబశ్రీ +ఘఅన్ష్ట్రఱ%) పౌరసత్వం గురించి గత కొంతకాలంగా చర్చలు జరుగుతున్నాయి. ఆయనకు రెండు దేశాల పౌరసత్వం ఉందా? లేదా ఆయన భారత పౌరుడు కాదా అని గత కొన్ని సంవత్సరాలుగా అనేక మందికి సందేహాలు వచ్చాయి. తాజాగా, ఈ అంశంపై అలహాబాద్ హైకోర్టు లక్నో బెంచ్ కీలక నిర్ణయం తీసుకోవాలని హోం మంత్రిత్వ శాఖను ఆదేశించింది. ఈ అంశంపై కర్ణాటకకు చెందిన ఒక వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్ ఆధారంగా కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అందులో రాహుల్ గాంధీ విదేశీ పౌరసత్వాన్ని నిరూపించగల ఈమెయిల్‌లు తన వద్ద ఉన్నాయని పిటిషన్ దాఖలు చేసిన వ్యక్తి పేర్కొన్నాడు.అలహాబాద్ హైకోర్టు లక్నో బెంచ్, ఈ కేసు విచారణలో హోం మంత్రిత్వ శాఖకు నాలుగు వారాల సమయం ఇచ్చింది. ఈ సమయంలో, హోం మంత్రిత్వ శాఖ ఈ అంశంపై సమగ్రంగా పరిశీలించి, నిర్ణయం తీసుకోవాలని కోరింది. ఈ కేసు తదుపరి విచారణ తేదీని ఏప్రిల్ 21, 2024గా నిర్ణయించారు. ఈ సమయంలో, హోం మంత్రిత్వ శాఖ

2లో

## తెలంగాణ హైకోర్టులో గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్



హైదరాబాద్, మార్చి 24: గ్రూప్-1 అభ్యర్థులు (తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష పేపర్లను రీవాల్యుయేషన్ జరిపించాలంటూ హైకోర్టులో అభ్యర్థులు పిటిషన్ వేశారు. గ్రూప్ 1 మెయిన్స్ రీవాల్యుయేషన్ జరిపించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. గ్రూప్ 1 మూల్యాంకనం లోపభూయిష్టంగా జరిగిందని పిటిషనర్లు తెలిపారు. 18 రకాల సబ్జక్టులుంటే 12 సబ్జక్టుల నిపుణులతోనే దిద్దించారన్నారు. 3 భాషల్లో పరీక్ష జరిగినా తగిన నిపుణులతో దిద్దించలేదని వెల్లడించారు. ఒకే మాధ్యమంలో నిపుణులైన వారితో రెండు భాషల (తెలుగు, ఇంగ్లీష్) పేపర్లు దిద్దించచారని.. దీంతో మూల్యాంకణంలో నాణ్యత కొరవడిందన్నారు. తెలుగు మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందని పిటిషనర్లు చెప్పుకొచ్చారు. పిటిషనర్ల వాదనలు విన్న హైకోర్టు.. టీజీపీఎస్సీకి (%ఱ+ూాజ%) నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో కౌంటర్ వేయాలని టీజీపీఎస్సీని హైకోర్టు ఆదేశించింది. గ్రూప్-1 మెయిన్స్‌పై తదుపురి విచారణను హైకోర్టు ధర్మాసనం నాలుగు వారాలకు వాయిదా

2లో

## ఢిల్లీ చేరుకున్న కాంగ్రెస్ నేతలు..

హైదరాబాద్, మార్చి 24: పార్టీ అధిష్టానం పిలుపుతో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతలు సోమవారం సాయంత్రం ఢిల్లీ చేరుకున్నారు. మరి కాసేపట్లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నివాసంలో కానీ.. ఏఐసీసీ నూతన కార్యాలయంలో కానీ పార్టీ అధిష్టానం పెద్దలతో వీరంతా భేటీ కానున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా కేబినెట్ విస్తరణపై చర్చించనున్నారు. రేవంత్ రెడ్డి కేబినెట్‌లో ఆరు పదవులు ఖాళీగా ఉన్నాయి. వీటిపై చర్చించనున్నారు. సామాజిక సమీకరణలతోపాటు గతంలో ఇచ్చిన హామీల మేరకు వీటిని భర్తీ చేయాలని పార్టీ అధిష్టానాన్ని వారు కోరనున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ సమావేశానికి తెలంగాణ వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్‌తోపాటు టీ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సైతం హాజరు కానున్నారు. ఇక ఈ ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి వెంట డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతోపాటు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఉన్నారు.మరోవైపు.. రేవంత్ కేబినెట్‌లో ఆరుగురికి మంత్రి పదవులు కట్టబెట్టేందుకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. మార్చి 30వ తేదీ ఉగాది. ఈ పండగ నాటికి కేబినెట్ కూర్పును పూర్తి చేయాలనే లక్ష్యంతో పార్టీ అధిష్టానం కృత నిశ్చయంతో ఉందని సమాచారం. ఆ క్రమంలో తెలంగాణ కాంగ్రెస్

2లో



## బారాముల్లాలో భారీ అగ్నిప్రమాదం

శ్రీనగర్: జమ్మూకశ్మీర్ లోని బారాముల్లా ఓల్డ్ టౌన్ జలాల్ మొహల్లాలో సోమవారం సాయంత్ర భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. మంటలు ఒక్కసారిగా చుట్టుపక్కలకు విస్తరించడం, పెద్ద ఎత్తున పొగలు కమ్ముకోవడంతో జనం భయాందోళనలకు గురయ్యారు. మంటల్లో సుమారు ఏడు ఇళ్లు ధ్వంసమైనట్టు తెలుస్తోంది.

2లో

## కమ్యూనిజానికి చావు లేదు: కూనంనేని



"మనిషి కి మరణం ఉంటుంది కానీ కమ్యూనిజానికి మరణం ఉండదు" అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సీపీఐ శత వసంతాల ఉత్సవాలను ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిధిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ.. 'సృష్టి ఉన్నంత కాలం, సూర్యకిరణాలు ఎర్రగా ఉన్నంత వరకు సీపీఐ ఉంటుందనే విషయం.. కమ్యూనిస్టుల పని అయిపోయిందనుకునే వాళ్లు గుర్తు పెట్టుకోవాలి' అని పేర్కొన్నారు. పూటకోపార్టీ మారే వాళ్లకంటే.. ఒకే పార్టీ, ఒకే సిద్ధాంతంతో ప్రజల సమస్యలపై

2లో

# ఢిల్లీ చేరుకున్న కాంగ్రెస్ నేతలు..

పార్టీ నేతలను ఢిల్లీకి పిలిపించారనే చర్చ సాగుతోంది. ఇంకోవైపు రంగారెడ్డి, హైదరాబాద్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల నుంచి కేబినెట్‌లో చోటు లేదు. దీంతో ఆ యా జిల్లాల్లోని వివిధ సామాజిక వర్గాల నేతలంతా రేసులో ఉన్నారు. ఇక నిజామాబాద్ జిల్లాలో సుదర్శన్ రెడ్డితోపాటు పలువురి పేర్లు వినిపిస్తున్నాయి. అలాగే ఆదిలాబాద్ జిల్లాలో ప్రేమ సాగర్ రావుతోపాటు ఎమ్మెల్యే వివేక్ పేరు సైతం వినిపిస్తోంది.వాకాటి శ్రీహరి ముదిరాజ్ పేరు వినిపిస్తోంది. అదే విధంగా నల్గొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి పేరు సైతం వినిపిస్తోంది. అయితే ఎంపీ ఎన్నికల్లో భువనగిరి నుంచి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపిస్తే.. కేబినెట్‌లో బర్త్ కేటాయిస్తామంటూ అధిష్టానం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఆఫర్ ఇచ్చినట్లు ఓ చర్చ సైతం గతంలో వైరల్ అయింది. ఆయన గెలుపుతో తనకు కేబినెట్‌లో చోటు కన్‌ఫార్మ్ అని రాజగోపాల్ రెడ్డి ఇప్పటికే ధీమా వ్యక్తం చేస్తున్నారు. అదీకాక.. రాజగోపాల్ రెడ్డికి కేబినెట్‌లో చోటు కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి సైతం సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో భేటీ అనంతరం వీరంతా ఈ రోజు రాత్రి పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. అలాగే ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన విజయశాంతి పేరు సైతం కేబినెట్‌లో కూర్పు కోసం జరుగుతోన్న చర్చలో వచ్చే అవకాశముందని తెలుస్తోంది.

# బారాముల్లాలో భారీ అగ్నిప్రమాదం

తక్షణం అగ్నిమాపక దళాలు, అత్యవసర సర్వీసులు రంగంలోకి దిగాయి. స్థానికులు సహకారంతో జాయింట్ రెస్క్యూ ఆపరేషన్ చేపట్టినట్టు అధికారులు తెలిపారు. మంటలు మరింత విస్తరించకుండా అదుపు చేస్తున్నామని, రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోందని చెప్పారు. కాగా, ప్రమాదంలో ప్రాణనష్టం కానీ, ప్రమాదానికి కారణాలు కానీ వెంటనే తెలియలేదు.

# నాగారంలో ఘనంగా లింగమంతుల పండుగ వేడుకలు

నాగారం, నమస్తే హైదరాబాద్ :(మార్చి 24) నాగారం మండల కేంద్రంలో ఘనంగా లింగమంతుల పండుగ వేడుకలు నిర్వహించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ జాతరలో శివుని అవతారంగా విశ్వసించే శ్రీ లింగమంతుల స్వామి మరియు అతని సోదరి చౌడమ్మలకు వివిధ పూజలు నిర్వహిస్తారు. యాదవుల ఆరాధ్య దైవమైన లింగమంతులు, చౌడమ్మల పండుగను నాగారం గ్రామ యాదవ ప్రజలు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా నాగారం గ్రామం యాదవ కుల పెద్ద లు అయిన పెద్ద గొల్ల పాక సోమయ్య,సారగొల్ల నూక నరేష్ ల ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి గంపల ప్రదక్షిణతో ఊరేగింపుగా గుడి వద్దకు వచ్చి సోమవారం చౌడమ్మకు బోనాలు చేసి నైవేద్యం పెట్టారు. భక్తులు ఇంటిల్లిపాది బంధువులు కలిసి పాలకాయలు,ఏటపోతులతో మొక్కులు సమర్పించుకున్నారు. భక్తి శ్రద్ధలతో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.మంగళవారం చంద్రపటం తొక్కడం, కళ్యాణం, జాగిలాలు ఆడడంతో జాతర ముగిస్తుందని ప్రధాన పూజారి తండు భిక్షం తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారి తండు కృష్ణమూర్తి, పెద్దగొల్ల,సారగొల్ల కుల పెద్దలు కన్నబోయిన లింగయ్య కన్నెబోయిన కొమురయ్య మంగదుడ్ల దశరథ,జక్కుల లింగయ్య,గాజరబోయిన లింగయ్య, బొబ్బిలి యాదయ్య, కడారి రమేష్, బక్కతట్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ హైకోర్టులో గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్

వేసింది. కాగా.. ఈనెలలోనే (మార్చి) గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలతో పాటు గ్రూప్-2, గ్రూప్-3 ఫలితాలను కూడా టీజీపీఎస్సీ విడుదల చేసిన విషయం తెలిసిందే. మార్చి 10, 11 తేదీల్లో గ్రూప్ 1 మెయిన్స్, గ్రూప్-2 రాత పరీక్షల మార్కులు విడుదలయ్యాయి. అలాగే మార్చి 14న గ్రూప్-3 ఫలితాలను కూడా టీజీపీఎస్సీ రిలీజ్ చేసింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో 563 పోస్టుల భర్తీకి గాను.. గత ఏడాది అక్టోబరు 21 నుంచి 27 వరకు గ్రూప్-1 పరీక్షలు జరిగాయి. ఈ మెయిన్స్‌కు 21,093 మంది అభ్యర్థులు హాజరయ్యారు. అలాగే గతేడాది డిసెంబర్ 15, 16 తేదీల్లో 783 గ్రూప్-2 పోస్టుల భర్తీకి పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షకు మొత్తం 2.36 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఇక 1,365 గ్రూప్-3 సర్వీస్‌ల పోస్టుల భర్తీ కోసం రాత పరీక్షలు నిర్వహించింది టీజీపీఎస్సీ. గత ఏడాది నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్-3 రాత పరీక్షలు జరిగాయి. ఈనెల 14న గ్రూప్-3 ఫలితాలను టీజీపీఎస్సీ విడుదల చేసింది.

# కమ్యూనిజానికి చావు లేదు: కూనంనేని

పోరాడుతున్న కమ్యూనిస్టులు ఎంతో గొప్ప అని, దీనికి కమ్యూనిస్టులైన ప్రతీ ఒక్కరు గర్వపడాలని అన్నారు.మత రాజకీయాలు చేస్తున్న బీజేపీ పుట్టకముందే ఈ దేశంలో హిందూత్వం ఉందని కూనంనేని అన్నారు. చీమలు పెట్టిన పుట్టలోకి పాము దూరినట్లు బీజేపీ ఈ దేశంలో హిందూత్వ ఎజెండాను ఎత్తుకుందన్నారు. రాముడికి, బీజేపీకి సంబంధం లేదని, శ్రీరాముడు జనమందరికీ చెందినవాడని అన్నారు. “మోసం చేయడంలో, కమ్యూనిస్టులను కరివేపాకులా వాడుకోవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు సిద్ధహస్తులే. కానీ, ఇది శాశ్వతం కాదు. భవిష్యత్‌లో కమ్యూనిస్టులదే రాజ్యం” అని కూనంనేని అన్నారు. సీపీఐ 100 వసంతాల ముగింపు సభ డిసెంబర్ 26న ఖమ్మంలో 5లక్షల మందితో ఘనంగా నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు.

# రాహుల్ గాంధీకి భారత పౌరసత్వం లేదా.. కోర్టు కీలక ఆదేశాలు..

ఎనిమిది వారాల సమయం కోరింది. దీంతో ఈ కేసు పరిణామాలు మరింత ఆసక్తికరంగా ఉంటాయనిపిస్తుంది.గతంలో కూడా ఆయన పౌరసత్వం గురించి అనేక ఆరోపణలు వచ్చాయి. అయితే, ఈసారి అలహాబాద్ హైకోర్టు లక్నో బెంచ్ ఈ అంశంపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని హోం మంత్రిత్వ శాఖకు నాలుగు వారాల సమయం ఇచ్చింది. ఈ కేసు విచారణలో, రాహుల్ గాంధీ పౌరసత్వం గురించి ఉన్న అనుమానాలను నివృత్తి చేయడానికి అవసరమైన సమాచారాన్ని సమర్పించాలని కోర్టు ఆదేశించింది.

# క్షయ రహిత సమాజం ధ్యేయంగా కృషి చేయాలి -డాక్టర్ లింగమూర్తి వైద్యాధికారి

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చ్ 24: ప్రపంచ క్షయ నిర్మూలన దినోత్సవం సందర్భంగా తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి (రావులపల్లి) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రావులపల్లి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ లింగమూర్తి మాట్లాడుతూ టీబీ వ్యాధి తుంపర్ల గాలి ద్వారా ఒకరి నుండి మరొకరికి వ్యాప్తి చెందే వ్యాధి అని వ్యాధి లక్షణాలను సకాలంలో గుర్తించి పరీక్షల నిర్వహించి వ్యాధి నిర్ధారణ అయితే ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు వాడితే పూర్తిగా నయమయ్యే జబ్బు టీబి అని తెలిపారు. ఈ వ్యాధి యొక్క లక్షణాలు వారం పాటు ఎడతెరిపి లేకుండా తెమడతో కూడిన దగ్గు, సాయంత్రం వేళ జ్వరం ,ఆకలి మందగించడం, బరువు కోల్పోవడం, ఆయాసం, చాతిల మంట, వీటిలో ఒకటి రెండు లక్షణాలు ఉన్నట్లయితే ల్యాబ్ ద్వారా లేదా ఎక్స్రే ద్వారా పరీక్షలు చేయించి నిర్ధారణ అయితే ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా




మందులు వాడాలని కోరారు. వ్యాధి బారిన పడినవారు మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలని మందులు సక్రమంగా వాడాలని సూచించారు. భారతదేశము నుండి 2030వ సంవత్సరం వరకు టీబి ని పూర్తిగా నిర్మూలించాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి కే రవికుమార్, సూపర్వైజర్ రసాల్బి, ఎంఎల్ హెచ్పి లు ఆరోగ్య సిబ్బంది రూప ఆశ వర్కర్లు పద్మ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


# ఆరు కాళ్లతో గొర్రె పిల్ల జననం

నాగారం, నమస్తే హైదరాబాద్ :(మార్చి 24) మండల పరిధిలోని పసునూరు గ్రామంలో ఆరుకాళ్లతో గొర్రె పిల్ల జన్మించింది. వివరాల్లోకి వెళితే పసునూరు గ్రామానికి చెందిన గొర్ల కాపరి ఉప్పుల లింగమల్లుకు చెందిన గొర్రె శనివారం ఒక గొర్రె పిల్లకు జన్మనిచ్చింది. ఆ గొర్రెపిల్ల ఆరుకాళ్లతో జన్మించింది. ముందు రెండు కాళ్లు వెనుక నాలుగు కాళ్లతో జన్మించింది. విషయం తెలుసుకున్న చుట్టుపక్కల వాళ్ళువచ్చి ఈ వింతను చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. ఒక రోజు వరకు బానే ఉన్నప్పటికీ ఆదివారం మరణించింది. జన్యులోపాలతో జన్మించడం వలన ఇలా జరుగుతుందని మండల పశువైద్యాధికారి బత్తుల రవి తెలిపారు



# సూర్యాపేట రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

సూర్యాపేట(నమస్తే హైదరాబాద్ ):సూర్యాపేట జిల్లాలోని బీబీగూడెం శివారులో సాయంత్ర జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన తొర్రూరు మండలం కాంటెయ్యపాలెంకు చెందిన గడ్డం రవీందర్ (34), ఆయన భార్య రేణుక (28), కుమార్తె రిషిత (8) ల మరణం గ్రామాన్ని విషాదంలో ముంచింది. ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతికి లోనైన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి. అసెంబ్లీ సమావేశాల మధ్యలోనే నేరుగా కాంటెయ్యపాలెం గ్రామానికి చేరుకున్నారు. మృతుల పార్థివ దేహాలను సందర్శించి, వారికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఒకే కుటుంబం ఇలా రోడ్డుప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం ఎంతో హృదయవిదారకమైన విషయం వారి మరణం పట్ల నాకు ఎంతో బాధ కలిగింది. ఈ కుటుంబానికి జరిగిన నష్టాన్ని ఏమి భర్తీ చేయలేం. వీరి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలబడతాం. బాధిత కుటుంబానికి తన ప్రఘాడసానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా వారు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి కుటుంబ సభ్యులకు మద్దతుగా నిలిచి, గ్రామ ప్రజలకు రోడ్డుప్రమాదాలపై అవగాహన పెంచుకోవాలన్న సూచనలు చేశారు. గ్రామస్థులు కూడా ఎమ్మెల్యే స్పందనను అభినందిస్తూ, ఈ దుర్ఘటనకు బాధ్యత వహించినవారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సంఘటన గ్రామం మొత్తాన్ని కలచివేసిన విషాద ఘటనగా మారింది. యశస్విని రెడ్డి ప్రత్యక్షంగా వచ్చి కుటుంబాన్ని పరామర్శించడంతో వారికి కొంత భరోసా లభించినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.



## బీసీల విద్య ఉద్యోగం రాజకీయ 42% వాటా కోసం 9వ షెడ్యూల్లో చేర్పించాలని డిమాండ్

### ఉమ్మడి వరంగల్ జిల్లా బిసి ఆజాద్ ఫెడరేషన్ ఇంచార్జ్ జినుకల లక్ష్మణరావు పటేల్



హనుమకొండ మార్చి 24 (నమస్తే హైదరాబాద్ ):ఈ నెల మార్చ్ 31వ తారీఖున ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద మనబి.సి ఆజాద్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ బి. సి లకు విద్యా ఉద్యోగ రాజకీయాలలో 42 శాతం వాటా కొరకు మన తెలంగాణ ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్రానికి సిఫారసు చేసింది.

అట్టి తీర్మానాన్ని ఆమోదింప చేసి 9వ షెడ్యూల్లో చేర్పించి మన మన పిల్లల భవిష్యత్తుకు బాటలు వేయాలని సంజయ్ కుమార్ నేతృత్వంలో ఆమరణ దీక్ష చేయబోతున్నారు. కావున బి. సి. బిడ్డ లమయిన మనం వారికి మద్దతుగా ఉండవలసిన అవసరం యున్నది. కావున ప్రతి జిల్లా నుండి మద్దతుగా బీసీలంతా ఐకమత్యంతో బి. సి బిల్లు ఆమోదానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## గట్టు మైసమ్మ ఆలయ భూమిని కాపాడండి - కొమ్మిడి మహిపాల్ రెడ్డి

ఘట్కేసర్ మార్చ్ 24 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ లోని ప్రజల ఆరాధ్య దైవం గట్టు మైసమ్మ అమ్మవారి ఆలయ భూమిని, ఆలయ ప్రాంగణంలోని సింగరాయ గుండ్లను కొందరు ( కాకతీయ బిల్డర్) తొలగించారని కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి లో దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గట్టు మైసమ్మ గుడి వద్ద భారీ పేలుళ్ల ప్రభావంతో, వచ్చిపోయే భక్తులు కు ఇబ్బందికరంగా ఉందని, గుడికి పగుళ్లు పడుతున్నాయని, ఆలయ ప్రతిష్టకు భంగం కలిగించేలా చేస్తున్నారని, ఆలయ పరిసరాల భూమిని ఆక్రమించుకోవాలని చూస్తున్నారని, ఆక్రమించు కోవాలనుకున్న వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా నాయకురాలు కొన్నే మాధవి, మమతా శర్మ, నాయకులు గార్లపాటి భాను ప్రకాష్ రెడ్డి, యువ మోర్చా నాయకులు అనిల్ గౌడ్, పవన్ సింగ్, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్న యువకుడు

ఘట్కేసర్ మార్చ్ 24 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని అంకుశాపూర్ లో నివసిస్తున్న భూపాల్ సింగ్ (30) సీలింగ్ ఫ్యాన్ కు ఉరేసుకొని చనిపోవడం జరిగింది. వివరాల్లోకెళ్తే భూపాల్ సింగ్ (30) ఆరు సంవత్సరాల క్రితం రాజస్థాన్ నుండి బీబీనగర్ చుట్టుపక్కల బ్రతుకుటకు వచ్చి ఇక్కడ కూరగాయల వ్యాపారం నడుపుతున్నాడు. ఐదు నెలల క్రితం అంకుషాపూర్ లో భార్య కూతురుతో కలిసి ఇల్లు కిరాయికి ఇల్లు తీసుకొని ఉంటున్నాడు. 24 మార్చి 25 భూపాల్ సింగ్ భార్య బీబీనగర్ వెళ్లి వచ్చి మధ్యాహ్నం ఇంట్లో చూడగా ఇంట్లో ఉన్నటువంటి భూపాల్ సీలింగ్ ఫ్యాన్ కు చున్నీ తో ఉరివేసుకొని ఉండడం కనిపించి చుట్టుపక్కల వారిని పిలిచి, వారి సాయంతో కిందికి దింపి. అంబులెన్స్ వారు వచ్చి చెక్ చేయగా అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు. గత కొంతకాలంగా ఆర్థిక పరిస్థితి బాగా లేనందున, అప్పులు ఎక్కువ అవడంతో, బాధపడుతున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపినారు, మృతుడి సోదరుడు గజేంద్ర సింగ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని తెలిపారు.



## ఎమ్మెల్యే నాగరాజు ఇఫ్తార్ విందులు ఎలా ఇస్తారు

### బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి



నమస్తే హైదరాబాద్ : :గుడి కడితే బిచ్చగాళ్ళుగా తయారవుతారని మాట్లాడి హిందూ మతాన్ని అగౌరవపరిచిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఒక మతాన్ని గౌరవిస్తూ మరో మతాన్ని వ్యతిరేకించడం చాలా విడ్డూరంగా ఉందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి విమర్శించారు.ఒక మతంకు చెందిన ఓట్లను ప్రామాణికంగా తీసుకొని వాళ్లని మాత్రమే ఓటర్లుగా భావిస్తూ కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకుగా మార్చుకుంటూ మిగతా మతాలను కులాలను పట్టించుకోకుండా వారికోసం విందులు ఏర్పాటు చేసి ప్రభుత్వ ధనాన్ని వాడుకొని విందులు ఇవ్వడం వల్ల వారి స్వలాభాన్ని మాత్రమే చూసుకుంటున్నారు తప్ప మిగతా మతాల వారిని మిగతా కులాల వారిని నియోజకవర్గ ప్రజలుగా వారి ఓటర్లుగా భావించడం లేదని ఆరోపించారు. నియోజకవర్గంలో ఎన్నో కులాలు,మతాలు ఉన్న వారందరినీ కలుపుకొనిపోకుండా కేవలం ఒక వర్గాన్ని వారి ఓటర్లుగా సృష్టించుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.గ్రామాల్లో కులాల వారిగా వారి వారి కులదేవతలను మొక్కుకుంటూ ఎన్నో పండుగలు జరుపుకుంటున్న వారి కోసం విందులు ఏర్పాటు చేసిన సందర్భాలు లేవు కానీ ఒక వర్గం కోసం ఎంపీ,ఎమ్మెల్యే విందులు ఏర్పాటు చేసి విందులు ఇవ్వడం వారి ఓటు బ్యాంకు రాజకీయానికి నిదర్శనమని అన్నారు.ఇప్పటికైనా మైనార్టీ సోదరులు కాంగ్రెస్ పార్టీ చేసే మోసాలను గమనించి వారికి చేస్తున్న అన్యాయాలను గుర్తించి కాంగ్రెస్ పార్టీకి వచ్చే స్థానిక సంస్థల్లో గట్టిగా బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు.నియోజకవర్గంలోని హిందూ బంధువులంతా ఒకటై కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమి ధ్యేయంగా పనిచేసి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని కోరారు.


## 37వ సారి రక్తదానం చేసిన వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు)



నమస్తే హైదరాబాద్ : పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఖానాపురం మండలంలోని రాగంపేట గ్రామానికి చెందిన బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) రక్తదాన చైతన్య యుద్ధంలో నేను సైతం అంటూ స్వతంత్ర సమరయోధులు షహీద్ భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి పురస్కరించుకొని సంవేదన 2లో భాగంగా నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్స్ ఆక్టివిటీస్ (నిఫా),యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో 37వ సారి రక్తదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చేస్తున్న ఈ రక్తదాన చైతన్య యుద్ధ కార్యక్రమంలో భాగంగా అందరి సహాయ సహకారాలతో గత 20 సంవత్సరాలు నుండి తను స్వయంగా 37 సార్లు రక్తదానం చేయడం జరిగిందన్నారు.తెలంగాణ ఆంధ్రప్రదేశ్,కర్ణాటక,ఢిల్లీ,హర్యానా ఈ ఐదు రాష్ట్రాలలో 1,00,000 మందికి పైగా రక్తదానం పై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.తను ఇప్పటి వరకు అత్యవసర సమయంలో ఉన్న వారి కోసం,తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఇప్పటివరకు 69 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.వివిధ అత్యవసర సమయంలో ఉన్న వారికి రక్తదాతల అందరి సహకారంతో 18,035 మందికీ ఉచితంగా రక్తం అందించడం జరిగిందని,అదేవిధంగా (కోవిడ్ – 19) కరోన మహమ్మారి విజ్రుంభిస్తున్న సమయంలో ప్లాస్మాదానంపై అవగాహన కల్పించి,కరోన బారిన పడిన వారికి 235 మందికి ఉచితంగా ప్లాస్మా అందించడం జరిగిందని,ఇప్పటి వరకు అవయవదానం పై మూడు అవగాహన సదస్సులు కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు.తను 37 సార్లు రక్తదానం చేసినందుకుగాను తన గురువులు,వరంగల్ పోలీసు ఉన్నతాధికారులు, రాగంపేట గ్రామ ప్రజలు,మిత్రులు,యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులు అభినందనలు తెలిపారు.తనకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ,ప్రోత్సహిస్తున్న తన కుటుంబ సభ్యులకు,వరంగల్ పోలీస్ డిపార్ట్మెంట్ అధికారులకు,గురువులకు,యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులకు,రక్తదాతలకు, మిత్రులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## చింతచెట్టు పై నుండి పడి వ్యక్తి దుర్మరణం

నమస్తే హైదరాబాద్ : చింతచెట్టు పై నుండి కాలు జారి కింద పడి ఓ వ్యక్తి దుర్మరణం చెందారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వర్ధన్నపేట పట్టణంలోని ఐదవ వార్డు నీలగిరి స్వామి తండాకు చెందిన నేతావత్ నిమ్మ (35) నేతావత్ విజయ,నేతావత్ కల్పన,నేతావత్ స్వర్ణ, మరియు4) నేతావత్ బుజ్జిలు కలిసి సోమవారం ఉదయం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని ఎండి.కతీజ బేగం ఇంటి వద్దకు వెళ్లి వారి ఇంటి ముందున్న చింత చెట్టుకు గల చింతకాయ తెంపుతామని తెలిపి ఇంటి యజమానికి సగం, తమకు సగం అని మాట్లాడుకొని చింతకాయ దులుపుతున్నారు.ఈ క్రమంలో మృతుడు నిమ్మ చెట్టు ఎక్కి తెంపుతుండగా 3:20 గంటలకు చెట్టుపై నుండి ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడగా తలకు తీవ్ర గాయమై అక్కడే మరణించాడని మృతుని భార్య నేతావత్ శారద ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.



## ఇంటర్వెల్, లంచ్ మాత్రమే కాదు.. ఏపీ పాఠశాలల్లో మరో బ్రేక్ కూడా..

ఏపీలోని పాఠశాలల్లో ఇంటర్‌వెల్, లంచ్ బ్రేక్ మాత్రమే కాదు.. అదనంగా మరో బ్రేక్ రానుంది. అదే వాటర్ బెల్. వేసవిలో విద్యార్థులు డీహైడ్రేషన్‌కు గురికాకుండా ఉండేందుకు ఏపీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. మార్నింగ్ 8.45 గంటలకు ఒకసారి.. 10.50 గంటలకి రెండోసారి.. 11.50 గంటలకు మూడోసారి బెల్ మోగించి.. ఐదు నిమిషాల చొప్పున స్టూడెంట్స్ మంచి నీళ్లు తాగేందుకు బ్రేక్ ఇవ్వనున్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరిగిపోతుండడంతో ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. వేసవి ప్రణాళికపై విపత్తుల నిర్వహణ, వైద్యారోగ్య శాఖ, పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన సీఎం చంద్రబాబు%ÔÇ% ఏ ప్రాంతంలోనూ తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఎండ వేడిమి సమాచారాన్ని మొబైల్ అలర్ట్స్ ద్వారా ఆయా ప్రాంతాల ప్రజలకు తెలియజేసి%ÔÇ% వారు ఎండలబారిన పడకుండా జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. ముందస్తు జాగ్రత్తలతో వడదెబ్బ మరణాలు నివారించాలని యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. వేసవిని ఉంచుకుని తీవ్ర వడగాలులు వీచే ప్రాంతాల్లో మజ్జిగ కేంద్రాలు, చలివేంద్రాలు ఏర్పాటుచేయాలని ఆదేశించారు.

# యువతలో మార్పు సమాజానికి శుభ పరిణామం

## సి.ఎస్.సి కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ పీవీపీ అంజనీ కుమారి

**నమస్తే హైదరాబాద్ :** నేటి తరం యువతలో మార్పు సమాజానికి ఎంతో శుభ పరణామం అని సి.ఎస్.సి కోర్టు హైదరాబాద్ సీనియర్ సూపరింటెండెంట్,ప్రముఖ సామాజిక వేత్త పీవీపీ అంజనీ కుమారి అన్నారు.శ్రీమయూరి నృత్యాలయ సాంస్కృతిక సేవా సమితి ఆధ్వర్యంలో ఉగాది 2025 విజయోత్సవాలలో భాగంగా హైదరాబాద్ కూకట్ పల్లిలోని భారత్ వికాస్ పరిషత్ లో ఆదివారం మధ్యాహ్నం నుండి రాత్రి వరకు బాల నృత్యోత్సవం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు కూచిపూడి,భరతనాట్యం,జానపద రంగాలలో తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సి.ఎస్.సి కోర్టు హైదరాబాద్ సీనియర్ సూపరింటెండెంట్,ప్రముఖ సామాజిక వేత్త పీవీపీ అంజనీ కుమారి హాజరై విద్యార్థులను,వారి తల్లిదండ్రులను,నృత్య గురువులను ఉద్దేశించి మాట్లాడారు.ప్రస్తుత పరిస్థితులు యువతకు చాలా అనుకూలంగా ఉన్నాయని,తమకు ఇష్టమైన సబ్జెక్టు ఎన్నుకునే అధికారం విద్యార్థుల చేతుల్లోనే ఉందని,ఈ సమాజంలో జీవించటానికి చదువు ఒక్కటే












మార్గం కాదని,తాము ఎన్నుకునే మార్గంలో అనేక రకాలైన రంగాలలో నైపుణ్యాన్ని చూపించే కాలం విద్యార్థుల ముందు ఉందన్నారు.ఈ ఆధునిక సమాజంలో సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఒక కుటుంబంలోని నలుగురు కూర్చొని సంతోషంగా మాట్లాడుకునే సమయం దొరకక ఒకే ఇంట్లో ఉంటున్నా మనం ఎన్నుకున్న రంగంలో మనం బిజీగా ఉంటూ ఎవరికి వారం యమునా తీరుగా ఉంటున్నామని తెలిపారు.ఆదివారం ఒకపక్క మన తెలంగాణలో పదో తరగతి పరీక్షలు,పరీక్షలు రాసే విద్యార్థులు వారి తల్లిదండ్రులు బిజీ అయినా ఈరోజు ఉగాది పచ్చడి తింటే తీపి పులుపు కారంతో ఎంత రుచిగా ఉంటుందో అంతకంటే ఈ హాల్ అటు తల్లిదండ్రులతో,నాట్య గురువులతో,ప్రదర్శన ఇచ్చిన నాట్య మయూరాలతో ఎంతో ఆహ్లాదముగా ఆనందంగా ఉందన్నారు.ఒకపక్క గురువుల ఉచ్చరణ ఉగాది రోజు పండితుల పఠనం,పిల్లల యొక్క సందడి అందరం ఒకచోట చేరి ఉగాది పచ్చడితో సంతోషం పంచుకోవడం లాగా ఈరోజే ఉగాది పండుగ వచ్చినట్లు ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు.అసలు మనకు ఇంత సమయం ఈ హైదరాబాదులో ఉందా అనిపిస్తుందని,నిజమే మానవుడు తలుచుకోవాలి దేన్నైనా మనం సాధించే సత్తా ఒక భారతీయులకే ఉందన్నారు.మరి భిన్న మతాలు భిన్న సంస్కృతులు కలిగిన భారతదేశం సాంప్రదాయాలకు పుట్టినిల్లని కొనియాడారు.ప్రపంచం మొత్తం భారతదేశం వైపు చూస్తుందని,మరి మనం ఒక సెల్ ఫోన్ ఉంటే చాలు ప్రపంచం మొత్తం మన దగ్గరే ఉన్నట్టు మనకు మనం ఫీల్ అవుతున్నామని అన్నారు.ముందుగా తల్లిదండ్రులకి గురువులకి హృదయపూర్వక పాదాభివందనాలు తెలిపారు.ఈ కాలంలో కొంత సమయం మనం పిల్లలతో గడిపితే పిల్లలు మనకి ఎంత సంతోషకరమైన వాతావరణాన్ని వాళ్ళ గురువుల ద్వారా మనకి కల్పిస్తున్నారని,కనుక మనం మన పిల్లలతో ఒక తల్లిదండ్రులుగా కాకుండా ఇంటికి పెద్దలుగా కాకుండా ఒక స్నేహితుల్లాగా ఉండగలిగితే కొంత సమయం మనం వాళ్లకి ఇస్తే ఎన్నో ఇలాంటి అద్భుతాలను ఇంకెన్నో మనం చూడగలమని సూచించారు.నేటి యువత చదువుతో ఉన్నతమైన శిఖరాలను అధిరోహిస్తూ అలాగే మారకద్రవ్యాలు,వరకట్న,లైంగిక వేధింపులతో అమ్మాయిలు వెనకబడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.భారతదేశ స్త్రీలకు పూర్తిగా స్వేచ్ఛ ఉన్న స్వేచ్ఛా జీవులుగా జీవించలేకపోతున్నారని దానికి కారణం పిల్లలు కాదు తల్లిదండ్రులుగా మనమే కనుక ఒక రెండు మూడు గంటలు ఉంటే పిల్లలతో మనం మమేకమై ఎంతో సంతోషంగా ఉన్నామో,ఇంకొంచెం సమయం పిల్లలతో మనం గడపడం మూలంగా వాళ్ళ మనోభావాలకు తగ్గట్టు మనం సహకరించిన వారం అవుతామని అన్నారు.ఇంకా నృత్య గురువుల విషయానికొస్తే నేటి ఆధునిక కాలంలో ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నవాళ్లు ఎన్నో అవకాశాల్ని అందిపుచ్చుకుంటున్నారు,బతకగలిగిన వాళ్లే బడిపంతులు లాగా మారిపోయారు,కానీ నాట్య గురువులు ఇప్పటికీ వాళ్ల జీవితానికి మన గుండె నుండి వచ్చే చప్పట్లు కోసం ఎదురుచూస్తున్నారు, అలాంటి గురువులకి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని,ఇలాంటి గురువులు దొరకటం పిల్లల అదృష్టమని,వాళ్లని మనం 100 కి 100 శాతం ఉపయోగించుకుంటే ఇలాంటి అవకాశాలను ఎన్నో అందిపుచ్చుకోవచ్చన్నారు.సంకల్ప బలం, ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే చదువుతోపాటు ఇలాంటి కలలను కూడా కలిగి ఉండటం రేపటి విజ్ఞానానికి నాందిగా ఉంటుందని చెప్పారు.ముఖ్యంగా శ్రీదేవి దాదాపు 4 నుండి 5 సంవత్సరాలనుండి నాకు తెలుసు,శిష్యుల కోసం ఆమె ఒక హైదరాబాదే కాదు చండీగఢ్,న్యూఢిల్లీ దేవస్థానాలలో అనేక కార్యక్రమాలు చేపట్టి అటు సాంస్కృతిక రంగంలో అనేక కార్యక్రమాలు చేపట్టిన శశ్రీ మూర్తి అని పొగిడారు.తమ తోటి గురువులతో ఈ కార్యక్రమాన్ని ఎంతో హుందాగా నిర్వహించడం దానిలో మమ్మల్ని పాలుపంచుకునే విధంగా మమ్మల్ని పిలవడం మాకు ఎంతో ఆనందంగా ఉందని ఇలాంటి కార్యక్రమాల్ని అన్నవరం, యాదగిరిగుట్ట,శ్రీశైలం,తిరుపతిలో 2025 సంవత్సరంలో చెయ్యాలని,పిల్లలకి ఒక దశ దిశను నిర్దేశించాలని కోరారు.ఎస్ డి జె స్కూల్ ప్రిన్సిపాల్ రాధా రాణి మాట్లాడుతూ ఇది నేటి సమాజానికి యువతకు శుభ పరిణామం అని,పిల్లలు వివిద రంగాలలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ఓపక్క చదువులో కూడా ఉన్నతమైన మార్గాన్ని నిర్మించుకోవటం శుభ పరిమాణం,దానికి తల్లిదండ్రుల యొక్క ప్రోత్సాహం,గురువుల యొక్క ఆశీస్సులు చాలా అవసరమని,ప్రస్తుత పరిస్థితుల్లో ఉపాధ్యాయ వృత్తి అన్నది చాలా ఖరీదుగా మారింది కానీ మనకున్న భారతీయ కళల్లో నేర్పించే గురువులు ఆనాడు కావచ్చు ఈనాడు కావచ్చు ఎదుటివారి నుండి వారు కోరుకునేది గుండె చప్పట్లు అని తెలిపారు.ఒక పక్క వాళ్ళ కార్యక్రమాల్లో ఉద్యోగంలో కావచ్చు వేరే వేరే రంగాల్లో కూడా వాళ్ళు ఉంటూ కొంత సమయం పిల్లల కోసం కేటాయించి వాళ్ళ కలల్ని బయటికి తీసుకొస్తున్నారని హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం నిర్వహణ కర్త ఆర్ఎస్ఎస్ రామకుమార్,నాట్య కిన్నెర నందిత, రాజనాల నాట్య గురువులు వి. ప్రశాంతి,హంస కూచిపూడి కళానిలయం,నాట్య గురువు ఎన్. కల్పన,రహని డాన్స్ అకాడమీ,నాట్య గురువు ఏ. అంజలి రెడ్డి నృత్యమాల నాట్య అకాడమీ,తమ శిష్య బృందంతో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం శ్రీదేవి,కార్యక్రమ రూపకర్త శ్రీరామ్ కుమార్ ఎంతో ఉత్సాహంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఏర్పాటు చేయడం అలాగే కార్యక్రమం ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా జరిగింది.

# చైతన్య కళా సంస్థ ఆధ్వర్యంలో బహుమతుల ప్రధానోత్సవం

## ఈనెల 26 న అల్ఫోర్స్ హై స్కూల్ లో వేడుకలు ముఖ్య అతిధులుగా హాజరుకానున్న ఈగ మల్లేశం

**నమస్తే హైదరాబాద్ :** :చైతన్య కళా సంస్థ ఆధ్వర్యంలో ఇటీవలే నిర్వహించిన వ్యాస రచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈనెల 26 న బహుమతులను ప్రదానం చేయనున్నట్లు సంస్థ కన్వీనర్ వల్లందాసు లక్ష్మణ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.పర్యావరణ పరిరక్షణ అనే అంశం పై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు వర్ధన్నపేట మండల కేంద్రంలోని అల్ఫోర్స్ హై స్కూల్లో బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం హాజరు కానున్నారని తెలిపారు.అదేవిదంగా వర్ధన్నపేట తహసీల్దార్ విజయ్ సాగర్,మున్సిపల్ కమిషనర్ ఇమ్మడి సుదీర్ కుమార్,వర్ధన్నపేట ఎస్.హెచ్.ఓ భూక్యా చందర్,డాక్టర్ భరత్,స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వర్ధన్నపేట బ్రాంచ్ మేనేజర్ సునీల్ కుమార్ లు హాజరవుతారని పేర్కొన్నారు.

# నిరుపేద ముస్లిం కుటుంబానికి పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జయరాజు చేయూత




**నమస్తే హైదరాబాద్ :** :నిరుపేద ముస్లిం కుటుంబానికి పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జయరాజు చేయూతనందించి తన ఔదార్యం చాటుకున్నారు. రంజాన్ పండుగ సందర్భంగా మడికొండకు చెందిన ఒక బీద ముస్లిం కుటుంబానికి నెలకు సరిపడా బియ్యం,నిత్యావసర సరుకులను సోమవారం పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జయరాజు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తను ప్రతి పండుగకు,ప్రతి నెల ఒక బీద కుటుంబానికి సహాయం చేస్తూ ఉంటానని తెలిపారు.పండుగ సమయంలో నిరుపేదలు ఆర్థిక స్థోమత లేక పండుగలను సంతోషంగా జరుపుకోలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొనడం తనను కలచి వేసిందని, తనకు తోచినంతలో ఒక్క కుటుంబానికైనా పండుగ పూట సహాయం అందించాలని పేద కుటుంబాలకు సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. ఒకరికి ఒకరు సహాయం అందించుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# ఇరకాటంలో 'దోస్త్' ఆన్‌లైన్ వ్యవస్థ..

హైదరాబాద్, మార్చి 24: యేటా డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు నిర్వహించే ఏకీకృత ఆన్‌లైన్ వ్యవస్థ 'దోస్త్' (డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ) పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఇప్పటికే రాష్ట్రంలో ఇంటర్ పరీక్షలు పూర్తవగా ఇంతవరకూ దోస్త్ కన్వీనర్ నియామకం చేపట్టకపోవడమే అందుకు కారణం. రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిగ్రీ కళాశాలలను ఒకే గొడుగు కిందకు తెచ్చేందుకు ప్రవేశపెట్టిందే 'దోస్త్'. దీనిపై మొదట్నుంచీ ఉన్నత విద్యా మండలిలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఈ విధానం లోపభూయిష్టంగా ఉందని కొందరు ఉన్నతాధికారులు బాహాటంగా వ్యాఖ్యానిస్తున్నారు. ఈ క్రమంలో ఇందులో మార్పులు తేవాలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇందులో భాగంగా ఈ విధానం ఎత్తివేస్తే బాగుంటుందనే వాదనలూ లేకపోలేదు. ఇప్పటి వరకు కన్వీనర్‌ను నియమించకపోవడంపై మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. దోస్త్‌లో కొన్ని మార్పులు అవసరమని, ప్రభుత్వ నిర్ణయం మేరకు వ్యవహరిస్తామని అన్నారు.దోస్త్‌ను 2016%-%17 విద్యాసంవత్సరం నుంచి రాష్ట్రంలో అమలు చేస్తున్నారు. ఈ విధానంలో ఒకే ఒక్క దరఖాస్తుతో రాష్ట్రంలోని ఏ కాలేజీలోనైనా మెరిట్ ప్రకారం డిగ్రీలో ప్రవేశం పొందేందుకు అవకాశం ఉంది. అయితే గతంలో ప్రతి కాలేజీకి విడివిడిగా దరఖాస్తు చేసుకోవాల్సి వచ్చేది. దరఖాస్తు ఫీజు కూడా విడివిడిగానే చెల్లించాలి. కానీ 'దోస్త్' అమల్లోకి వచ్చిన తర్వాత కేవలం రూ. 200 ఫీజుతో అన్ని కాలేజీలకు ఒకేసారి అప్లై చేసుకునే వెసులుబాటు లభించింది. ఆన్‌లైన్ పోర్టల్‌తో పాటు మొబైల్ యాప్ కూడా అందుబాటులోకి తెచ్చారు. దీంతో విద్యార్థులు సులభంగా, తక్కువ ఖర్చుతో డిగ్రీ ప్రవేశాలు పొందే అవకాశం చిక్కింది. అయితే ఇది పూర్తిగా ఆన్‌లైన్ వ్యవస్థ కావడంతో మారుమూల గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అవగాహన లేమివల్ల దరఖాస్తులు నింపడంలో పొరపాట్లు దొర్లుతున్నాయి. అంతేకాకండడా మెరిట్ ప్రకారం సీట్ల కేటాయింపు ఉండటంతో విద్యార్థులు కొందరికి దూరంగా ఉన్న కాలేజీల్లో సీట్లు వస్తున్నాయి. దీంతో సీటు వచ్చినా విద్యార్థులు చేరడం లేదు. ఇంకోవైపు ప్రైవేటు కాలేజీలు ముందే విద్యార్థుల చేత తమ కాలేజీలో చేరేలా ప్రాధాన్యత ఆప్షన్లు పెట్టిస్తున్నాయి. ఈ కారణాల వల్ల 'దోస్త్'ప్రవేశాల ప్రక్రియను పలు దఫాలుగా నిర్వహిస్తున్నారు. దీంతో అకడమిక్ సంవత్సరం చాలా ఆలస్యమవుతోంది. రాష్ట్రంలో ప్రతి ఏటా సగటున 3.90 లక్షల మంది ఇంటర్ పాసవుతున్నారు. వీరిలో 45 శాతం మంది మాత్రమే డిగ్రీ కోర్సుల్లో చేరుతున్నారు. కానీ రాష్ట్రంలో 1,055 కాలేజీల్లో 4.62 లక్షల డిగ్రీ సీట్లున్నాయి. ఇంటర్ ఉత్తీర్ణులంతా డిగ్రీలో చేరినా ఇంకా 70 వేలకుపైగా సీట్లు మిగిలిపోతున్నాయి. 416 గ్రామీణ కాలేజీల్లో ప్రవేశాలు 30 శాతం మించడం లేదు.

## వర్దన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని తండాలను గ్రామపంచాయతీలుగా మార్చాలి

### అసెంబ్లీలో చర్చించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



నమస్తే హైదరాబాద్ : వర్దన్నపేట మున్సిపాలిటీలో విలీనం అయిన 13 తండాలను గ్రామపంచాయతీగా మార్చాలని వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం జరిగిన అసెంబ్లీలో ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ మున్సిపాలిటీలో విలీనం అయిన 13 తండాలలోని గిరిజన ప్రజలు నిత్యం తన కార్యాలయం చుట్టూ తిరుగుతూ వినతిపత్రం అందిస్తున్నారని తెలిపారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం తండాలను మున్సిపాలిటీగా చేసిందని, తండావాసులు తను గెలిచిన నాటి నుంచి మాకు గ్రామపంచాయతీగా చేయాలని వినతి పత్రాలు అందజేయగా పలుమార్లు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి, వరంగల్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు.దీనిపైన మంత్రి స్పందించి త్వరలోనే వారిని మున్సిపాలిటీ నుంచి గ్రామపంచాయతీగా మార్చి వారి సమస్యను పరిష్కరించాలని అసెంబ్లీ సాక్షిగా మంత్రిని కోరారు.

## బొక్కలగూడెం ఇకనుండి వెంకట్రావుపల్లి గ్రామం

### పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే నాగరాజు



నమస్తే హైదరాబాద్ : :బొక్కలగూడెం గ్రామం పేరు ఇకనుండి వెంకట్రావుపల్లి గ్రామంగా మార్పు చేసింది రాష్ట్ర ప్రభుత్వం.వర్దన్నపేట మండల పరిధిలోని బొక్కలగూడెం గ్రామ పేరును మార్చాలని వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి,శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే స్పందించిన మంత్రి గ్రామ పేరును వెంకట్రావుపల్లె గా మార్చినందుకు మంత్రికి ఎమ్మెల్యే నాగరాజు అసెంబ్లీ సాక్షిగా ధన్యవాదాలు తెలిపారు.గ్రామం పేరును మార్చుతూ ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేయడంతో గ్రామస్థులు ఎమ్మెల్యే నాగరాజు మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిదంగా ఐనవోలు మండల పరిధిలోని ఒంటిమామిడిపల్లి గ్రామ పంచాయతీ రెవెన్యూ గ్రామంగా మార్చాలని అసెంబ్లీ సాక్షిగా ఎమ్మెల్యే నాగరాజు మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లారు.

## దశదిన కర్మకు హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి, మాజీ ఎంపీ బోయినపల్లి

నమస్తే హైదరాబాద్ : :ఐనవోలు మండలంలోని పంథని గ్రామ మాజీ ఎంపీటీసీ బోయినపల్లి సోమేశ్వర్ రావు దశదిన కార్యక్రమానికి రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, బోయినపల్లి వినోద్ కుమార్ హాజరయ్యారు. సోమవారం పంథిని గ్రామంలోని సోమేశ్వర రావు స్వగృహానికి వెళ్ళి సోమేశ్వరరావు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మెన్ మోటపోతుల మనోజ్ గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ, బిఆర్ఎస్ మండల మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, సీనియర్ నాయకులు చింతపట్ల సోమేశ్వర్ రావు, మాజీ సర్పంచ్ చిన్నపాక శ్రీనివాస్,మండల నాయకులు,గ్రామ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ప్రతిష్ట మహోత్సవ ఆహ్వాన పత్రిక విడుదల

### గుడి నిర్మాణం కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించిన పూజారి వేద పండితులు భాస్కర చారి



నమస్తే హైదరాబాద్ : :శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవాలయం ప్రతిష్ట మహోత్సవ ఆహ్వాన పత్రికను గుడి నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ప్రతిష్ట పూజారి వేద పండితులు భాస్కర చారి విడుదల చేశారు.పర్వతగిరి మండలంలోని వడ్లకొండ గ్రామంలో నూతనంగా వడ్లకొండ గ్రామస్థుల ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో శ్రీ హనుమాన్ లక్ష్మణ,గణపతి, శివలింగ నందిశ్వర,నాగేంద్రస్వామి,నవగ్రహ, కీర్తిద్వజ శిఖర కళాశ ప్రతిష్ట మహోత్సవం ఏప్రిల్ 02 బుధవారం నుండి 04 శుక్రవారం వరకు జరుగు ఆహ్వానం పత్రిక ను నూతనంగా నిర్మాణం చేపట్టిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ఆలయంలో ఆలయ నిర్మాణం కమిటీ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికను ఆలయ ప్రతిష్ట పూజారి వేద పండితులు విడుదల చేసారు.ఆలయ దేవాలయం ప్రతిష్ట, పూజారి వేద పండితులు బాష్కరచారి ప్రతిష్ట కార్యక్రమాల వివరాలు తెలుపుతూ శ్రీమత్ శ్రీ విశ్వావసు నామ సంవత్సర చైత్ర మాస శుద్ధ సప్తమి శుక్రవారం సరియగు తేది. 02.04.2025 బుధవారం రోజున ఉదయం. 09.00 గంటల నుండి మంగళవాయిద్యములచే శ్రీ మహా గణధిపతి పూజ, వైదిక పుణ్యహవచనము,షోడా శామాతృక పూజలు, పంచాంగవ్య ప్రశాన యాగశాల ప్రవేశం, ద్వారాతోరణ పూజ స్తంభపూజ,ఆకాండ స్థాపన,అంకురార్పణ,ప్రధాన కళస్థాపన,ఏకశితి పదవాస్తు భైరవ హెూగిని,క్షేత్రపాల నవగ్రహ సర్వతో భద్ర మండల అవగాహన ప్రతిష్ట మూర్తుల అవగాహన ప్రతుష్టయాగరంభం వాస్తు హెూమధులు మహనీవేదన మంత్ర పుష్పములు తీర్థ ప్రసాద వితరణలు సాయంత్రం 5.00 గంటల నుండి పూజలు,జాలధి వాసము జరుపబడును.తేది. 03.04.2925 గురువారం రోజున ఉదయం 8.00 గంటల నుండి వేద పారాయణ ఉపనిషత్ పారాయణ,శ్రీ మహా గణపతి పూజ,వరుణ యనం, పంచామృతా,నవనీతది వాసములు,మూల మంత్రనుస్థాన వాహనంలు,ఉదయం.11.00 నుండి ప్రతిష్ట మూర్తుల ఊరేగింపు, గ్రామోత్సవం వైభవముగా జరుగుతుంది.తేదీ. 04.04.2025 న ఉదయం 07.42 నిముషాలకు మృగశిర నక్షత్రయుక్త మేష లగ్న సుముహూర్తంన శ్రీ సీతారామచంద్ర స్వామి,పరివార దేవత యంత్ర విగ్రహ ప్రతిష్టపనలు చేయుటకు శుభం శ్రీ మాతదేవి ఉపసకులు కోటి దీపోస్తవప్రధాన ఆధ్వర్యులు చతుర్షతదిక ప్రతిష్ట చార్యులు శ్రీ శ్రీ శ్రీ రేవల్లి రాజు శర్మ కరకములచే యంత్ర స్థాపన జరుగునని ఆలయ ప్రతిష్ట పూజారి భాస్కరచారి తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయం నిర్మాణం కమిటీ సభ్యులు ఆమడగాని రాజు యాదవ్ మాజీ సర్పంచ్,అత్తి రేవతి కుమార్ మాజీ ఎంపీటీసీ మాట్లాడుతూ వడ్లకొండలో నూతనంగా నిర్మాణం చేసిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ప్రారంభ ఉత్సవాలలో ఆలయ నిర్మాణంనకు విరాళాలు ఇచ్చిన భక్తులు,గ్రామ ప్రజలు,మండల ప్రజలు అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమలో ఆలయ కమిటీ సభ్యులు బోయినపల్లి స్వామిరావు, చందసాని సమ్మయ్య,జుట్టుకొండ రమేష్,కరిమిళ్ల దేవేందర్ రావు,జుట్టుకొండ రాజు,తక్కళ్లపెల్లి సంపత్ రావు,దాడి లింగయ్య,కరిమిళ్ల దుర్గారావు, దాడి సాదనందం,దాడి మురళి,దాడి వినయ్, కోదాటి కుమార్ రావు,అలుగునూరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఇఫ్తార్ విందు ఇస్తే తప్పేంటి ?

### బీజేపీ మత రాజకీయాలు మానుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు



నమస్తే హైదరాబాద్ : :రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలకు ఎమ్మెల్యే ఇఫ్తార్ విందు ఇస్తే తప్పేంటని, బీజేపీ నాయకులు మత రాజకీయాలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు హితువు పలికారు.సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అనిల్ రావు మాట్లాడుతూ విద్యా వ్యవస్థను పటిష్టం చేయాలనే ఉద్దేశ్యంతో గుళ్ళు కడితే బిచ్చగాళ్ళు అవుతారు బడులు కడితే విద్యావంతులు అవుతారని గతంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడిన సందర్భాన్ని వక్రీకరిస్తూ రాజకీయ రంగు పులిమి బీజేపీ నాయకులు ఎన్నో ఆరోపణలు చేశారని ప్రస్తుతం ఇఫ్తార్ విందు ఇచ్చిన కూడా అలాగే మత రాజకీయాలు చేస్తున్నారని,బీజేపీ నాయకులు ఇలాంటి చిల్లర మాటలు మానుకోవాలని హెచ్చరించారు.ఇకనైనా బీజేపీ హిందుత్వాన్ని అడ్డుపెట్టుకొని మత రాజకీయాలు,కుల రాజకీయాలు,కుళ్ళు రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. ప్రజల్లో విశ్వాసముంటే నాయకుడిగా గెలిపిస్తారు మతాన్ని కులాలను అడ్డుపెట్టుకొని రాజకీయం చేయాల్సిన అవసరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు లేదని ఒక ఉన్నతమైన స్థాయిలో ఐపీఎస్ అధికారిగా ఎంతోమందికి కులాలను మతాలను చూడకుండా న్యాయం చేసిన వ్యక్తి అని అన్నారు. గిరిజన కులస్తులు తీజ్ పండుగలు చేసుకుంటే పాల్గొన్నారని,ముదిరాజులు పెద్దమ్మ,గంగమ్మ పండుగలకు,గౌడ కులస్తులకు కాటమయ్యలు,క్రిస్మస్ పండుగ వస్తే ప్రతి ఒక్క చర్చికి,రంజాన్ పండుగ సందర్భంగా ప్రతి ఒక్క ముస్లిం సోదరులకు వ్యక్తిగతంగా ఆర్థికంగా శుభాకాంక్షలు ఇఫ్తార్ విందులను ఇస్తూ కుల మతాలకు అతీతంగా ఆదర్శంగా ఉండే వ్యక్తిని అగౌరవంగా మాట్లాడడం కించపరచడం సరికాదని అన్నారు.బీజేపీ ఆధ్వర్యంలో ఒక ఇఫ్తార్ విందునైన ఏర్పాటు చేసిన దాఖలాలు ఉన్నాయా అని ప్రశ్నించారు.భారతదేశం మతాలకు,సాంప్రదాయాలకు,సంస్కృతికి పుట్టిన ఇల్లులాంటిదని,భిన్నత్వంలో ఏకత్వంగా సాంప్రదాయాలను గౌరవిస్తూ ముందుకు సాగాల్సిన మనం ఇంకా మతాలను కులాలను రెచ్చగొడుతూ కుటిల రాజకీయాలకు పాల్పడుతూ మతాలను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించొద్దని అన్నారు.ఇక ఓటర్ల విషయానికొస్తే మతాలను కులాలను రెచ్చగొట్టే పార్టీలను పక్కనపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజానీకం పట్టం కట్టారని అది గుర్తుతెరిగి మాట్లాడాలని ఓట్ల కోసం ఓటు బ్యాంకు కోసం మతాల మధ్య చిచ్చు పెట్టాల్సిన అవసరం కాంగ్రెస్ పార్టీకి కానీ స్థానిక ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు కు గాని లేదని అన్నారు.ఇక స్థానిక ఎలక్షన్ల విషయానికొస్తే ఓటర్లు చైతన్యవంతులని హిందూ ముస్లిం క్రిస్టియన్ అంతా ఒక్కటే అని నిరూపిస్తారని బీజేపీ దాని షాడో పార్టీ బీఆర్ఎస్ ఎన్ని నాటకాలు ఆడినా ఎన్ని కుళ్ళు కుతంత్రాలు చేసిన కాంగ్రెస్ పార్టీ నగార మోగించడం ఖాయమని అన్నారు.ఈ సమావేశంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ, తెలంగాణల్లో స్కూళ్లకు వేసవి సెలవులు ఎన్ని రోజులంటే.?

పరీక్షల కాలం ముగిసింది.. ఇక వేసవి సెలవులు వచ్చేస్తున్నాయ్. మొదట ఇంటర్.. ఆ తర్వాత టెన్త్ పరీక్షలు పూర్తి చేసిన విద్యార్థులకు సూపర్ గుడ్ న్యూస్. ఈ ఏడాది వేసవి సెలవులు భారీగానే ఉండనున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఏప్రిల్ 24న చివరి పనిదినం కాగా.. మరో మూడు రోజులు అనగా ఏప్రిల్ 27న ఫలితాలు ప్రకటించి.. స్కూల్స్‌కి వేసవి సెలవులు ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. ఏపీలోని పాఠశాలలకు ఏప్రిల్ 27 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులు కాగా.. తిరిగి జూన్ 12న స్కూల్స్ రీ-ఓపెన్ కానున్నాయి. అటు తెలంగాణలోనూ పాఠశాలలకు భారీగానే వేసవి సెలవులు ఉండనున్నాయి. ఏప్రిల్ 27 నుంచి జూన్ 11 వరకు సెలవులు ఉండనున్నాయి. తిరిగి స్కూల్స్ జూన్ 12న తెరుచుకోనున్నాయి. గత సంవత్సరంలోనూ జూన్ నెలలో వడగాల్పులు విపరీతంగా ఉండటం వల్ల.. ఈ సెలవుల తేదీలు మారే అవకాశం లేకపోలేదు. అయితే వేసవి సెలవులపై ఒకట్రెండు రోజుల్లో తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉంది.అటు ఏపీలో ఇంటర్ విద్యలో కీలక మార్పులు అమలు చేయనున్న కూటమి సర్కార్. దానికి అనుగుణంగా అకాడమిక్ క్యాలెండర్ సిద్ధం చేసినట్టు సమాచారం. ఏటా జూన్ 1న ప్రారంభమయ్యే ఇంటర్ విద్యా సంవత్సరం ఈ ఏడాది ఏప్రిల్ 1న మొదలుకానుందని తెలుస్తోంది. ఏప్రిల్ 7 నుంచి అడ్మిషన్లు స్టార్ట్ చేసి ఏప్రిల్ 24 నుంచి క్లాసులు నిర్వహిస్తారట. ఆపై మే నెలాఖరు వరకు సెలవులుండగా.. జూన్ 2న తిరిగి కాలేజీలు ప్రారంభం అవుతాయి. మొత్తం 235 రోజులు తరగతులు జరగనున్నాయి. అలాగే వేసవి సెలవులు కాకుండా మొత్తం 79 హాలిడేస్ ఉంటాయని సమాచారం.

NH paper 25-03-25 (4).pmd 5 3/25/2025, 1:43 AM

# రైతులందరికి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

## జుక్క దయాకర్ రెడ్డి



నమస్తే హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రరైతు సంఘం ఆధ్వర్యంలో అడ్డగూడూరు మండలకేంద్రం లో మూడవ మహాసభ పట్టేటి యాదగిరి అధ్యక్షతన జరిగింది, ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శిలు జక్కా దయాకర్ రెడ్డి, మరియు ఉప్పుల కొమరయ్య హాజరై,మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వాగ్దానాలన్నిటిని రైతు భరోసా, రైతు రుణమాఫీ, లను వెంటనే విడుదల చేయాలని అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని పెండింగ్ ప్రాజెక్టులకు కావలసిన నిధులు వెంటనే విడుదల చేసి టెండర్లు పిలిచి కాలువలకు మరమ్మతులు చేసి వ్యవసాయ రంగానికి సాగునీరు గ్రామాలలో తాగునీరు వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

పాల రైతులకు ప్రతి 15 రోజులకు ఒకసారి బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులకు కావలసిన వ్యవసాయ పరికరాలు సబ్సిడీ రేటు పై ఇవ్వాలని డిమాండ్ చేశారు.

రైతుల పట్ల రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి విడనాడాలని డిమాండ్ చేశారు లేనియెడల గ్రామాలలో అన్ని వర్గాల రైతులను రాజకీయంగా చైతన్యవంతంగా చేసి ఉద్యమాలు ఉధృతం చేస్తామని అని అన్నారు. ఈ మహాసభలో సిపిఐ జిల్లా సహకార దర్శి యానాల దామోదర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు చేడే చంద్రయ్య, మండల పార్టీ కార్యదర్శి రేకల శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి బెల్లి శ్రీకాంత్, చెడిపల్లి రవీందర్, బోనుగ సుదర్శన్ రెడ్డి, సోలిపురం నాగిరెడ్డి, బొంగు లింగయ్య, జక్కుల దుర్గయ్య, ఎల్లంల నరేష్, పట్టేటి యాదగిరి, తిరుపతి లక్ష్మీనారాయణ, గుడిలి యాదయ్య, ముక్కాముల మహేష్, గొలుసుల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

తదనంతరం ఏకగ్రీవంగా నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది

అధ్యక్షులుగా భానుగా సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా సోలిపురం నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చెడిపల్లి రవీందర్, సహాయ కార్యదర్శిగా బొంగు లింగయ్య, కోశాధికారిగా జక్కుల దుర్గయ్య, మరో 9 మందితో కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న డాక్టర్ ఎం చలపతిరావు



నమస్తే హైదరాబాద్ : :హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా శాయంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టీబి నోడల్ డాక్టర్ ఎం చలపతిరావు ప్రశంస పత్రం అందుకున్నారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవ సందర్భంగా శాయంపేట మండల కేంద్రంలో ఉత్తమ సేవలు అందించినందుకుగాను కేఎంసి ఆడిటోరియంలో హన్మకొండ కలెక్టర్ పి ప్రావీణ్య శాయంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టీబి నోడల్ డాక్టర్ ఎం చలపతిరావు కు ప్రశంస పత్రం అందజేసి అభినందించారు.

# గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులకు కళ్ల జోళ్ల పంపిణీ



నమస్తే హైదరాబాద్ : తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు సోమవారం వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాలలో కంటి పరీక్షలు నిర్వహించి కళ్ళ జోళ్ళు పంపిణీ చేశారు. ఆర్బీఎస్కే వర్ధన్నపేట టీం బి ఫిబ్రవరి నెలలో తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థినులకు వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాలలో కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా దృష్టిలోపం ఉన్న విద్యార్థలకు సోమవారం ఆర్బీఎస్కే ద్వారా ఉచితంగా కళ్ల జోళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ గణేష్ యాడాల,డాక్టర్ రజిత,ఫార్మసిస్ట్ స్వాతి, సమీనా ఏఎన్ఎం,ఇంచార్జ్ ప్రిన్సిపల్ జ్యోతిర్మయి, హెల్త్ సూపర్వైజర్,తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన తొర్రూరు మార్కెట్ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి







తొర్రూరు,24మార్చి,క్రాంతిజ్యోతి:ప్రమాదానికి గురైన బాధిత కుటుంబాలను తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి పరామర్శించారు.

పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్విని రెడ్డి,పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం ప్రమాదానికి గురైన బాధిత కుటుంబాలను తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇటీవలే ప్రమాదానికి గురైన తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామానికి చెందిన 18 కుటుంబాలకు 3 కుటుంబాలను చర్లపాలెం గ్రామంలో పరామర్శించి 15 కుటుంబాలను మహబూబాబాద్ గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ లో పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి మనో ధైర్యం కల్పించారు. ఆయన మండల నాయకులు తొర్రూరు పట్టణ నాయకులు,చర్లపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు,ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ సెల్ నాయకులు కాంగ్రెస్ పార్టీ చెర్లపాలెం గ్రామ సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,వివిధ సంఘాల అధ్యక్షులు,నాయకులు,ముఖ్య కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన వరంగల్ ఏసిపి నంది రామ్ నాయక్

## పండగలు సమీపిస్తున్న వేళ నగరంలో శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టిన పోలీస్ శాఖ




నమస్తే హైదరాబాద్ : :వరంగల్ ఏసిపి నంది రామ్ నాయక్ రౌడీ షీటర్లకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పండగలు సమీపిస్తున్న వేళ నగరంలో శాంతి భద్రతలపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి పెట్టింది. అందులో భాగంగా సోమవారం నగరంలోని రౌడీషీటర్స్ కు ఏసిపి నందిరాం నాయక్ కౌన్సిలింగ్ నిర్వహించారు. రంజాన్,ఉగాది,శ్రీరామనవమి పండుగలు సమీపిస్తున్న నేపథ్యంలో శాంతి భద్రతలకు ఏలాంటి భంగం కలిగించే విధంగా ఎవరు వ్యవహరించిన చర్యలు కట్టిన తరంగా ఉంటాయని ఏసీపీ నంది రాం నాయక్ హెచ్చరించారు. ముఖ్యంగా రౌడీ షీటర్స్ సత్ప్రవర్తనతో ఎలాంటి అల్లర్లకు పాల్పడకుండా ఉండాలని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మట్టెవాడ సిఐ టీ గోపి, పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# పన్నులు సకాలంలో చెల్లించి.. అభివృద్ధికి సహకరించండి

## ఎల్ ఆర్ ఎస్ పై ప్రభుత్వ రాయితీని సద్వినియోగం చేసుకోవాలి వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ ఇమ్మడి సుదీర్ కుమార్

నమస్తే హైదరాబాద్ : పన్నులు సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ ఇమ్మడి సుదీర్ కుమార్ కోరారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో కమిషనర్ ఇమ్మడి సుదీర్ కుమార్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున ఇంటి పన్ను,వృత్తి వ్యాపార లైసెన్స్ లు,నల్లా బిల్లులు వెంటనే చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో ఇంకా చాలా మంది పన్నులు చెల్లించాలని, ఈ పన్నులు చెల్లించని వారిపై మున్సిపల్ చట్టం 2019 ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అదేవిధంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తు చేసుకున్న వారికి 25 శాతం రిబెట్ ఇచ్చే అవకాశం ఈ నెల 31న ముగిస్తుందన్నారు. అలాగే ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 2020 సంవత్సరంలో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్లాట్ యజమానులు ఈనెల 31 లోగా చెల్లించి ప్రభుత్వం అందించే రాయితీని పొందాలని అన్నారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని ప్లాట్లను క్రమబద్దీకరించుకోవాలని సూచించారు.



# రైతుల గురించి మాట్లాడే నైతిక అర్హత ఎర్రబెల్లి దయాకర్ రావుకు లేదు

## టీపీసీసీ గీతసెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్



**నమస్తే హైదరాబాద్ :** :మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు అధికారం పోతే గాని రైతులు గుర్తుకు రాలేదని రైతుల గురించి మాట్లాడే నైతిక అర్హత ఎర్రబెల్లి దయాకర్ రావుకు లేదని టిపిసిసి గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ విమర్శించారు.రైతులకు నీళ్లు రావడం లేదంటూ ఎర్రబెల్లి దయాకర్ రావు మొసలి కన్నీరు కారుస్తున్నారని దుయ్యబట్టారు.అధికారంలో ఉండగా ఎర్రబెల్లి దయాకర్ రావుకు రైతులు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు.ప్రజల్లో ఉనికి కోల్పోయిన దయాకర్ రావు నీళ్ల రాజకీయం చేస్తూ రైతులను అయోమయానికి గురి చేస్తున్నారని తెలిపారు. వరంగల్ జిల్లా రైతులు చైతన్యవంతులని ఎర్రబెల్లి దయాకర్ రావు మాయమాటల్లో రైతులు పడవద్దు అన్నారు.రైతుల పట్ల సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో పని చేస్తున్నారని తెలిపారు.సకాలంలో రైతులకు నీళ్లు అందుతాయని దయాకర్ రావు రైతులను రెచ్చగొట్టే చర్యలను నీళ్ల రాజకీయాలు మానుకోవాలని వెంకట రమేష్ గౌడ్ హితువు పలికారు.

# కరీంనగర్ జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశంలో నమిండ్ల

**నమస్తే హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశంలో పీసీసీ జనరల్ సెక్రటరీ,కరీంనగర్, మానకొండూర్ నియోజకవర్గాల కో ఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.సోమవారం కరీంనగర్ ఇందిర ఫంక్షన్ హాల్ లో మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు,జై భీమ్,జై సంవిధన్ అభియాన్ సన్నాహక సమావేశంలో ముఖ్య అతిధిగా సీడబ్ల్యూసి సభ్యులు,ఏఐసీసీ కార్యదర్శి వంశీ చందర్ రెడ్డి,పీసీసీ జనరల్ సెక్రటరీ, కరీంనగర్,మానకొండూర్ నియోజకవర్గాల కో ఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం.గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం,సుడ చైర్మన్,సిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్, హుజురాబాద్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఒడితల ప్రణవ్, పీసీసీ జనరల్ సెక్రటరీ బొమ్మ శ్రీకాంత్,ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్,తదితరులు,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





# టీడీపీతోనే పల్లె ప్రగతి సాధ్యం

టీడీపీతోనే పల్లె ప్రగతి సాధ్య మని డోన ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి అన్నారు. సోమవారం మండ లంలోని బూరుగుల, సీతమ్మతండా గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో ఆయన మాట్లాడారు. పల్లె పండుగ కార్యాక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు వేశామన్నారు. వేసవిలో తాగునీటి స మస్య తలెత్తకుండా తగు జాగ్రతలు తీసుకుంటున్నామన్నారు. అనంత రం ఎమ్మెల్యే సీతమ్మతండా గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థినులతో మాట్లాడారు. నాయకులు వై లక్ష్మీనారాయణయాదవ్, ప్రభాకర్‌రెడ్డి, ఈవోఆర్డీ బాలక్రిష్ణుడు, ఏఈ ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఇసుకను నమ్ముకొని జీవనం సాగించే కుటుంబాలకు ఉపాధి కల్పించాలి

## బిఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట నాయకులు గడ్డం సంతోష్ కుమార్



**నమస్తే హైదరాబాద్ :** :ఆకేరు వాగును నమ్ముకొని ఇసుక పై ఆధారపడి జీవనం సాగించే పేద కుటుంబాలను ఆదుకోవాలని, అదేవిదంగా వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని వర్ధన్నపేట పట్టణ బిఆర్ఎస్ నాయకులు గడ్డం సంతోష్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు.సోమవారం వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఫైనాన్స్ లు,అప్పులు,గిరిగిరి చిట్టీలు ఎత్తుకొని ప్రస్తుతం వాటిని కట్టలేక బతుకు జీవుడా అంటూ జీవిస్తున్న కుటుంబాలకు ఆదెరువు కరువై అన్నమో రామచంద్ర అంటూ తీవ్ర వేదనలో జీవితాలు చాలిస్తున్న నిరుపేద కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ప్రభుత్వం నూతన ఇసుక పాలసీని తీసుకురావడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని,ఇసుక మీద ఆధారపడే కుటుంబాలు రోడ్డున పడి, దిక్కు తోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతకుముందు ఇదే ఆకేరు వాగు నుండి ట్రక్ షీట్ తీయడం ద్వారా ప్రభుత్వానికి ఆదాయం కూడా చేకూరిందని,అదేవిధంగా ట్రక్ షీట్ తీస్తూ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.గత ఎన్నో ఏళ్ళ నుండి ఇదే ఆకేరు వాగును నమ్ముకుని జీవనం సాగిస్తున్న వారు ఇప్పుడు ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతూ బ్రతుకుతున్నారని విచారం వ్యక్తం చేశారు.ప్రజాప్రతినిధులు,అధికారులు ఈ ఆకేరు పరివాహక ప్రాంత ప్రజల గురించి ఆలోచించి త్వరితిగతిన ఉపాధి అవకాశాలను కల్పించి వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఏడాదిన్నరలో 5 సార్లు బదిలీ.. తహసీల్దార్‌కు గుండెపోటు!




బాన్సువాడ, మార్చి 24: ఆయనో నిజాయితీ పరుడైన ప్రభుత్వ అధికారి. భార్య కూడా ప్రభుత్వ ఉద్యోగి. దంపతులిద్దరూ ఒకేచోట పనిచేసే అవకాశం ఉన్నా ఉన్నతాధికారుల నిర్లక్ష్యం వల్ల ఏడాదిన్నర కాలంలో వరుసగా ఐదు సార్లు బదిలీ చేశారు. దీంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురైన ఆయన గుండెపోటుతో మృతి చెందాడు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో ఓ ప్రభుత్వాధికారికి జరిగిన అన్యాయం ఇది. తోటి ఉద్యోగులు తెలిపిన ప్రకారం..నాలుగు రోజుల క్రితం తహసీల్దార్ల బదిలీల జాబితా వెలువడింది. ఇందులో బాన్సువాడ ఆర్టీవో కార్యాలయంలో తహసీల్దార్‌గా పనిచేస్తున్న విజయ్‌కుమార్ (59)ని ఎల్లారెడ్డి ఆర్డీవో ఆఫీస్‌కు బదిలీ చేశారు. సర్కార్ ఉత్తర్వుల మేరకు ఆయన ఈ నెల 24న విధుల్లో చేరాల్సి ఉంది. అయితే మార్చి 22న అర్ధరాత్రి విజయ్ కుమార్ గుండెపోటుకు గురయ్యారు. దీంతో ఆయన ఆదే రోజు మృతి చెందారు. విజయ్‌కుమార్ స్వగ్రామం ఆర్మూర్. ఆయన భార్య ప్రభుత్వ ఉపాధ్యాయురాలు. వీరి దంపతులకు ఇద్దరు కూతుళ్లు. భార్యాభర్తలు ఒకే దగ్గర పనిచేసేందుకు అవకాశమున్నా, ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో ఏడాదిన్నరలో ఐదుసార్లు బదిలీ చేశారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా నిర్మల్ జిల్లాకు బదిలీ చేశారు. ఆ తర్వాత మళ్లీ నిబంధనలకు విరుద్ధంగా ఆదిలాబాద్ జిల్లాలో పోస్టింగ్ ఇచ్చారు. స్పౌస్ కోటాలో నిజామాబాద్‌కు బదిలీకి ప్రయత్నం చేయగా అతడి విజ్ఞప్తిని అధికారులు పట్టించుకోకుండా కామారెడ్డికి బదిలీ చేశారు. అనారోగ్య సమస్యలు ఉన్నాయని ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా కామారెడ్డి జిల్లాలో మరో మూడు సార్లు బదిలీ చేశారు. ఇలా తరచూ బదిలీలతో విసిగెత్తి తీవ్ర మానసిక ఒత్తిడికి గురైన విజయ్ కుమార్‌కు తాజాగా గుండెపోటు వచ్చింది. దీంతో కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ ఆయన శనివారం అర్ధరాత్రి మృతి చెందారు.

# శ్రవణ్‌ను అరెస్ట్ చేయొద్దు.. సుప్రీం ఆదేశం





న్యూఢిల్లీ, మార్చి 24: ఫోన్ ట్యాపింగ్ కేసులో శ్రవణ్ రావుకు ఊరట లభించింది. విదేశాల నుంచి భారత్ వచ్చేందుకు ఆయనను అరెస్ట్ చేయకుండా సుప్రీం కోర్టు మధ్యంతర రక్షణ కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసింది. సుప్రీం నుంచి ఊరట లభించడంతో ఈవారం చివర్లో శ్రవణ్ రావు హైదరాబాద్ రానున్నారు. పోలీసుల విచారణకు హాజరుకావాలని కోర్టు ఆదేశించింది. ఈరోజు ఏమైనా అరెస్ట్ చేస్తారా అని ధర్మాసనం ప్రశ్నించగా.. లేదంటూ తెలంగాణ ప్రభుత్వం తరుపు న్యాయవాది సమాధానం ఇచ్చారు. 48 గంటల్లో శ్రవణ్ రావు ఇండియాకు వస్తారని సీనియర్ న్యాయవాది దామ శేషాద్రి నాయుడు కోర్టుకు తెలిపారు.తెలంగాణ ఫోన్ ట్యాపింగ్‌పై ఈరోజు సుప్రీంలో విచారణకు వచ్చింది. శ్రవణ్ రావు దాఖలు చేసిన పిటిషన్‌పై ఈరోజు విచారణ జరిగింది. ఈ క్రమంలో శ్రవణ్‌కు సుప్రీంలో స్వల్ప ఊరట లభించింది. శ్రవణ్‌పై కఠిన చర్యలు తీసుకోవద్దంటూ సుప్రీం ఆదేశాలు ఇచ్చింది. అలాగే పోలీసుల విచారణకు సహకరించాలని శ్రవణ్‌కు సుప్రీం ఆదేశించారు. కచ్చితంగా విచారణకు హాజరుకావాల్సిందే అని స్పష్టం చేసింది. విచారణ నిమిత్తం అమెరికా నుంచి భారత్‌కు వచ్చేందుకు శ్రవణ్‌ను అరెస్ట్ చేయకుండా సుప్రీం మధ్యంతర రక్షణ కల్పించింది.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బ్యూరోకాట్‌లో హైకోర్టు న్యాయమూర్తుల అక్రమ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో శ్రవణ్ రావు నిందితుడిగా ఉన్నారు. తెలంగాణ హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ వేయగా.. అందుకు ధర్మాసనం నిరాకరించింది. ఈ క్రమంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీం కోర్టును శ్రవణ్ రావు ఆశ్రయించారు. దీంతో జస్టిస్ బి.వి నాగరత్నతో కూడిన ధర్మాసనం ముందు పిటిషన్ విచారణకు వచ్చింది. శ్రవణ్ రావు తరపున సీనియర్ న్యాయవాది దామ శేషాద్రి నాయుడు వాదనలు వినిపించారు. శ్రవణ్‌ను అరెస్ట్ నుంచి మధ్యంతర రక్షణ కల్పించాలని న్యాయస్థానాన్ని కోరారు. ఇక 48 గంటల్లోనూ శ్రవణ్ అమెరికా నుంచి భారత్‌కు చేరుకుంటారనే విషయాన్ని కూడా కోర్టుకు తెలియజేశారు సీనియర్ న్యాయవాది. అలాగే పోలీసులు ఏమైనా చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నారాని కోర్టు ప్రశ్నించగా.. అలాంటి ఏమీ లేదని తెలంగాణ ప్రభుత్వం తరపు న్యాయవాది తెలిపారు. ఈ క్రమంలో ఈవారంలో హైరదాబాద్‌కు రానున్న శ్రవణ్ రావుకు పోలీసులు నోటీసులు ఇస్తారా లేక.. విచారణకు పిలిపి అనేక విషయాలు తెలుసుకున్న తర్వాత అరెస్ట్ చేస్తారా అనేది తెలియాల్సి ఉంది.

# ఒరెయ్ పొలం నుంచి అవి ఎలా దొంగతనం చేశార్రా..

బంగారం, వెండి, డబ్బు, ఇనుము, ట్రాన్స్‌ఫార్మర్లు, మోటర్లు, వాహనాలు, గేదెలు అపహరణకు గురయ్యాయి అంటూ మనం తరచుగా వార్తలు వింటూ ఉంటాం. ప్రస్తుతం సీసీ కెమెరాలు రావడం, టెక్నాలజీ ద్వారా పోలీసుల ట్రాకింగ్ పెరిగిపోవడంతో.. దొంగలు రూట్ మార్చారు. కొత్త తరహా దొంగతనాలకు తెరా లేపారు. పొలాలన్నే రైతులు ఆరుగాలం పండించిన పంటలను చోరీ చేస్తున్నారు. టమాట, ఉల్లి, మిర్చి, పత్తి వంటివి ఎత్తుకుపోవడం ఇప్పటివరకు మనం చూశాం. కానీ ఇప్పుడు అంతకుమించిన దొంగతనమే అశ్వాపురం మండలంలో జరిగింది.వివరాల్లోకి వెళితే.. మొండికుంట గ్రామానికి చెందిన లింగారెడ్డి అనే రైతు సాగు చేస్తున్న జామాయిల్ తోటలో 120 చెట్లను నరికి.. ఆ దుంగలను రాత్రికి రాత్రే మాయం చేశారు రైతులు. దొంగతనం జరగక ముందు రోజు సాయంత్రం వరకు పొలం దగ్గర ఉన్న రైతు తన జమాయిల్ చెట్లు వేపుగా పెరిగాయని మంచి రేటు పలుకుతాయని ఆనందపడ్డాడు. తెల్లారి పొలం దగ్గరికి వెళ్లేసరికి తన జామాయిల్ చెట్లు మాయమయ్యేసరికి లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించాడు. సుమారు 80 వేల విలువ గల 12 టన్నుల జామాయిల్ కర్ర చోరీకి గురైందని, రైతు పొలంలో వేసుకున్న చెట్లకు కూడా రక్షణ లేకుండా పోతే ఏం చేయాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు వివరాలు సేకరించి ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు.

# ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు

## ఏ.కే.యూ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి.

## విద్యార్థుల్లో సేవా గుణాలు పెంపొందుతాయన్న ప్రిన్సిపాల్



నమస్తే హైదరాబాద్ : ,జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు గణనీయంగా పెంపొందుతాయని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్ మూర్తి అన్నారు. స్థానిక ఏ.కే.యూ సమావేశపు హాలు లో సోమవారం ఉదయం వికసిత్ భారత్ ప్రోగ్రాంలో భాగంగా జరిగిన ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ల సర్టిఫికెట్ల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్ సర్టిఫికేట్లు ఉన్నత చదువులకు ఎంపికలోనూ, ఉన్నత స్థాయి ఉద్యోగాల నియామకం లోనూ ఎంతగానో ఉపయోగ పడతాయని విద్యార్థులకు సూచించారు. ఉప కులపతి ప్రొఫెసర్ మూర్తి మాట్లాడుతూ ఏ వృత్తినైనా నిబద్ధతతో చేసినప్పుడే సత్ఫలితాలు వస్తాయని అందుకోసం ప్రతి ఒక్కరూ సమాజాభివృద్ధిలో భాగంగా నిబద్ధతతో పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉ ందన్నారు.వికసిత్ భారత్ ప్రోగ్రాంలో భాగంగా ఇటీవల ఒంగోలు నందు ఏ.కే.యూ, ఇతర డిగ్రీ కళాశాలల ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు బాధ్యతతో పనిచేసి నూతనంగా ఏర్పడిన ఆంధ్ర కేసరి యూనివర్శిటీకి మంచి పేరు, ప్రఖ్యాతులు తీసుకొని వచ్చారని అన్నారు. ప్రతి ఒక్కరూ జీవితం గురించి బాగా ఆలోచించి నిర్ణయం తీసుకున్నప్పుడే భవిష్యత్ బంగారుమయం అవుతుందని ప్రొఫెసర్ మూర్తి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన ఏ.కే.యూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు మాట్లాడుతూ విద్యార్థులలో సేవా గుణాన్ని, సేవా తత్పరతను పెంపొందించడానికి ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగ పడుతాయని అన్నారు. సమాజాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ శ్రమించాల్సి ఉందని, నగర, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో సమాజాభివృద్ధి కోసం ప్రత్యేక క్యాంపుల ద్వారా పాటు పడుతున్న ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లకు ప్రతి ఒక్కరూ చేయూత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. ప్రత్యేక ఆహ్వానితురాలుగా హాజరైన వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలా మణి మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమాల ద్వారా జట్టు సభ్యులలో ఐకమత్యం, సోదర భావం, సేవాగుణం వంటి మంచి లక్షణాలు అలవడు తాయని ఆమె పేర్కొన్నారు. 1977లో దివిసీమ ఉప్పెన సమయంలో ప్రభుత్వం కళాశాలల తరుపున నిర్వహించిన సేవా కార్యక్రమాలలో తాను ఒక ఎన్.ఎస్.ఎస్ వాలెంటీరుగా పనిచేయడం జరిగిందని ప్రొఫెసర్ నిర్మలా మణి తన కాలేజీ చదువుల నాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నారు. అనంతరం వి.సి ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలా మణి, ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ తదితరుల చేతుల మీదుగా విద్యార్థులకు ఎన్.ఎస్.ఎస్. సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఎన్.ఎస్.ఎస్ విభాగం తరుపున సమన్వయ కర్త డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ వందన సమర్పణతో ఈ కార్యక్రమం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ సోషల్ వర్క్ విభాగం హెడ్ డాక్టర్ పిల్లి వెంకటరావు, ఇంజనీరింగ్ విభాగం ఇన్చార్జి డాక్టర్ ఆర్ శ్రీనివాస్,ఎస్.ఎస్.ఎన్ డిగ్రీ కళాశాల ఎస్.ఎస్.ఎన్ ప్రోగ్రాం ఆఫీసర్ టి.రాజేంద్ర,పలు డిగ్రీ కళాశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.




# 10వ తరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించి బందోబస్త్ ఏర్పాట్లను తనిఖీ చేసిన ఎస్ఐ రాజమోహన్ రావు

నమస్తే హైదరాబాద్ : మార్కాపురం పట్టణం..10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరుగేలా భద్రతా ఏర్పాట్లను ఎస్ఐ రాజమోహన్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానికంగా ఉన్న పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి భద్రతా చర్యలను పర్యవేక్షించారు.

విద్యార్థులు, తల్లిదండ్రులు, పరీక్షల నిర్వహణ అధికారులకు అవసరమైన సూచనలు అందించారు. నిబంధనలను ఉల్లంఘించే చర్యలకు ఉపక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అధికారులు ప్రజా దర్బార్ అర్జీలను నిర్లక్ష్యం చేయరాదు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు


నమస్తే హైదరాబాద్ : ,అధికారులు ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చే అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. మండల తహా సిల్దార్ కార్యాలయంలో లో సోమవారం జరిగిన ప్రజా దర్బార్ కార్యకమానికి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా లింగసముద్రం మండలంలో ఎక్కువగా భూ సమస్యలు ఉన్నాయని భూ సమస్యల పరిష్కారానికి రెవిన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపించి పరిష్కరించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు.యర్రారెడ్డిపాలెం, పెంట్రాల, ఆర్ఆర్ పాలెం, మొగిలిచర్ల పంచాయతీల్లో జిజిపి ల్యాండ్ లో ఉన్నటువంటి ప్రజలు హౌసింగ్ స్కీమ్ ద్వారా కొత్తగా ఇల్లు నిర్మించుకునేందుకు పొజిషన్ సర్టిఫికెట్స్ ఇవ్వటం లేదని అక్కడ ప్రజలు ఆయనకు తెలియచేయగా, తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే గారు జిల్లా జాయింట్ కలెక్టర్ తో మాట్లాడి సమస్యను పరిష్కరించవలసిందిగా కోరారు.జాయింట్ కలెక్టర్ గారు త్వరలో ఆయా గ్రామాల్లో రెవెన్యూ అధికారులు గ్రామ సభలు నిర్వహించి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.


ప్రజా దర్బార్ కార్యక్రమంలో మొత్తం 106 అర్జీలు వివిధ సమస్యలపై వచ్చాయి వాటిని సంబంధిత అధికారులు పంపించి సమస్యలను త్వరగా పరిష్కరించవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎస్ సీతామహాలక్ష్మి, ఎంపీడీవో కట్టా శ్రీనివాసులు, ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు ప్రజలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# కమ్మవారిపాలెం, నరిశెట్టి వారి పాలెంలకు అవార్డు అంద జేత






నమస్తే హైదరాబాద్ : ,ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం మార్చి 24వ తేదీ – 2025 సందర్భంగా మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న కమ్మవారిపాలెం , నరిశెట్టివారిపాలెం, ఇవి రెండు టీబీ ముక్త్ పంచాయతీలుగా ఎంపిక కాబడినందున సోమవారం ఆ గ్రామ పంచాయతీలకు సంబంధించిన వైద్యాధికారిణి సిబ్బందికి , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి చేతుల మీదుగా ఈ రెండు పంచాయతీలకు అవార్డు ను అందజేశారు.ఈ అవార్డు కార్యక్రమానికి మాచవరం వైద్యాధికారిణి డాక్టర్ ఎస్ డి. జువేరియా భాను, ఎమ్ ఎల్ హెచ్ పి /సి హెచ్ ఓ ఎస్. పరంజ్యోతి, ఏ ఎన్ ఎమ్ లు టి.గీత, కే.సుమాంజలి, నరి శెట్టివారిపాలెం కార్యదర్శి జి. రాంబాబు, కమ్మవారిపాలెం కార్యదర్శి యు. శారద హాజరై అవార్డు అందుకున్నారు.

# మహిళలు - పిల్లల సలహా కేంద్రాల నిర్వహణపై ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్న

నమస్తే హైదరాబాద్ :, దేశం, ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లాలో మహిళల పిల్లల సలహా కేంద్రాల నిర్మాణం, అభివృద్ధి, పథకాలు, కేటాయించిన %–% వాడిన నిధుల, పనితీరు సిబ్బంది గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర మహిళలు పిల్లల అభివృద్ధి శాఖ సహాయ మంత్రి, సావిత్రి ఠాకూర్ సమాధానమిస్తూ %– దేశంలో హింసకు గురైన మహిళలకు మద్దతు సహాయం అందించడానికి ఏర్పాటైనది "వన్ స్టాప్ సెంటర్లు (సలహా కేంద్రాలు) పథకం". ఈ సెంటర్లలో రక్షణ, వైద్య, చట్టపర, మానసిక, తాత్కాలిక వసతి, కౌన్సిలింగుతో సహా అనేక రకాల సేవలు అందించబడుచున్నవని, అవసరాన్ని బట్టి ఈ కేంద్రాలు నిర్వహించబడతాయని, ప్రతి జిల్లాలో ఒక కేంద్రం ఉండేటట్లుగా కేంద్రం రాష్ట్రాలను ప్రోత్సహిస్తుందని, నేరాల రేటు అధికంగా వుండే జిల్లాలలో, పెద్ద భౌగోళిక ప్రాంతాలలో ఆకాంక్ష జిల్లాలో అదనపు కేంద్రాలు నడుపబడతాయని తెలిపారు. దేశంలోని పిల్లల శ్రద్ధ సంరక్షణ కొరకు చదువు,శిక్షణ, వినోదం, ఆరోగ్యం, సలహా, దత్తత, పెంపకం, మానసిక ఆరోగ్యం వంటి పలు సేవలను అందించుటకు ప్రభుత్వం పలు కార్యక్రమాలను "మిషన్ వాత్సల్య పథకం" ద్వారా అమలుచేయుచున్నదని తెలిపారు. అన్ని పథకాలకు నూరు శాతం ఆర్థిక సహాయాన్ని రాష్ట్రాలకు కేంద్రం అందిస్తుందని, అన్ని పథకాలను రాష్ట్రాలు అమలుచేస్తాయని తెలిపారు. దేశం మొత్తంలో 894 వన్ స్టాప్ సెంటర్లు ఆమోదించబడగా, 802 నిర్వహణలో వున్నాయని, ఆంధ్రప్రదేశ్ లో ఆమోదించబడిన 26 కేంద్రాలన్నీ నిర్వహణలో వుండగా, ప్రకాశం జిల్లాలో ఆమోదించిన 1 కేంద్రం నిర్వహణలో వున్నదని గత ఐదు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ కు రూ. 1,394.15 లక్షల నిధులు ఇవ్వడం జరిగిందని ఆయన తెలియజేశారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..